## పేదలకు మేలు చేస్తున్న

*మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్*
*బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో జోరుగా ప్రచారం*

# బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించండి

బన్సీలాల్‌పేట్, నవంబర్ 18 : పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూంలను నిర్మించి, సొంతింటి కలను నెరవేర్చారని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పేదలకు మేలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. శనివారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని పొట్టిశ్రీరాములు నగర్, జీవైఆర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలు, అరుణ్‌జ్యోతి కాలనీ, దేవీనగర్, సోమప్పమఠం బస్తీ, చాచా నెహ్రూనగర్ ప్రాంతాల్లో ఇంటింటికీ ప్రచారం చేశారు. జీవైఆర్ కాలనీ, పీఎస్ నగర్ బస్తీల్లో ప్రజలు పడ్డ ఇబ్బందులను కళ్లారా చూశానని, అలాంటి బస్తీల్లో సీఎం కేసీఆర్ ఆలోచనల మేరకు ఇప్పుడు నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ భవనాలను చూస్తుంటే ఎంతో ఆనందం కలుగుతున్నదన్నారు. ఈ భవన సముదాయాల్లో రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత పేద కుటుంబాలకు 5 లక్షల ఉచిత బీమా సదుపాయం, రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం, రూ.400కే గ్యాస్ సిలిండర్, ఆసరా పింఛన్ 3 వేలకు పెంచుతామని మంత్రి తెలిపారు. తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధితో బన్సీలాల్‌పేట్ రూపురేఖలు మారిపోయాయన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కార్యదర్శి రాజేందర్, నాయకులు కే.లక్ష్మీపతి, బాల్‌రాజ్ యాదవ్, ప్రేమ్ కుమార్, అరుణ్, రమణ, దేశపాకశ్రీను, కమల్‌కుమార్, జ్ఞాని, కేఎమ్.కృష్ణ, విజయ్‌శంకర్, విజయ్‌పాల్,రజాక్, ఫహీమ్, జావెద్, అబ్బాస్, రంజిత్, సీమా, శ్రీలక్ష్మి, మాధవి, జీవైఆర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ అధ్యక్షుడు ఎం.వెంకట్‌బాబు, సభ్యులు పాల్గొన్నారు.



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతు తెలుపుతున్న దేవినగర్ కాలనీ వాసులు



చిలుకానగర్‌లో ప్రచారం చేస్తున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

## కారు గుర్తుకు ఓటేస్తాం..

# కేసీఆర్ రుణం తీర్చుకుంటాం

ఉప్పల్, నవంబర్ 18: కారు గుర్తుకు ఓటేసి.. కేసీఆర్ సారు రుణం తీర్చుకుంటామని ఉప్పల్ ప్రజలు ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ఉప్పల్ డివిజన్, చిలుకానగర్ డివిజన్‌లో శనివారం అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాలనీలో మహిళలు బండారికి స్వాగతం పలుకుతూ, హారతులు పట్టారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మీ బిడ్డగా ఆశీర్వదించి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, మహేందర్, సంతోష్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా చిలుకానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే..

- పథకాలు బంద్ చేస్తరు.. కరెంట్ కోతలూ తప్పవు
- అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి
- మంత్రి చామకూర మల్లారెడ్డి



పీర్జాదిగూడలో నిర్వహించిన ఆటో-క్యాబ్ డ్రైవర్ల ర్యాలీలో విజయ సంకేతం చూపిస్తున్న మంత్రి మల్లారెడ్డి, మేయర్లు సామల బచ్చిరెడ్డి, జక్క వెంకట్ రెడ్డి, మంద సంజీవ రెడ్డి, దర్గా దయాకర్ రెడ్డి తదితరులు

మేడ్చల్, నవంబర్ 18 : కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేయలేదు.. కానీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి చామకూర మల్లారెడ్డి విమర్శించారు. అభివృద్ధి చేసుకున్న తెలంగాణను ఆ పార్టీకి అప్పగిస్తే ఆగం కాక తప్పదన్నారు. శనివారం బోడుప్పల్‌లో నిర్వహించిన సీనియర్ సిటిజన్ సమావేశం, పీర్జాదిగూడలో ఆటో, క్యాబ్ యూనియన్ ఎన్నికల ప్రచార ర్యాలీ, నారపల్లిలో ప్రజా ఆశీర్వాద సభలకు మంత్రి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే పథకాలు బంద్ అవుతాయని, కరెంట్ కోతలు తప్పవన్నారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందన్నారు. అభివృద్ధిని ముందుకు తీసుకుపోదామా? కాంగ్రెస్‌కు మద్దతు పలికి సర్వనాశనం చేసుకుందామా? ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. తొమ్మిదిన్నరేండ్లలో రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. ఇంటింటికీ తాగునీరు, 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, దళితబంధు, కులవృత్తులకు ప్రోత్సాహం తదితర సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు.కాంగ్రెస్ హయాంలో కరెంట్ సక్రమంగా రాక పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్, పీర్జాదిగూడ మేయర్లు సామల బుచ్చిరెడ్డి, జక్క వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్, చామకూర భద్రారెడ్డి, ప్రీతిరెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ రెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల సంక్షేమానికి కేసీఆర్ కృషి

*ఎమ్మెల్యే కృష్ణారావుకు మద్దతు తెలిపిన బ్రాహ్మణ సంఘం నేతలు*



బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 18 : సీఎం కేసీఆర్ బ్రాహ్మణులకు సమున్నతమైన గౌరవం కల్పించి, వారి సంక్షేమానికి కృషి చేశారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఎన్‌కెఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కృష్ణారావు పాల్గొని మాట్లాడారు.సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. దేవాలయాల పునర్నిర్మాణం, పూజారులకు గౌరవ వేతనాన్ని అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని మతాల పండుగలను అధికారికంగా నిర్వహించి పేదలకు కానుకలను అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజల మధ్య విద్వేషాలు నింపుతూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీని అందించాలని కోరారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం నేతలు ఎమ్మెల్యే కృష్ణారావుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రచార్య, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు అనితాశ్రీపాల్, బ్రాహ్మణ సంఘం నేతలు పంచ గంగేశ్వర్, శేషగిరి, మూర్తి, ఠాగూర్, రమాదేవి పాల్గొన్నారు.


**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
Syndicate

**స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, హైదరాబాద్**
సోమాజిగూడ (4928), # 6-3-1086, 1వ అంతస్తు, విస్టాగ్రాండ్ టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ-500082
ఫోన్.:040-23436965,Mobile No: 8446128770
ఇ-మెయిల్: Cb4928@canarabank.com.

**స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)](స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇకమీదట ''చట్టం''గా రిఫర్ చేయబడుతుంది) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో **తెలిపిన మొత్తం రూ. 9,63,40,678.64/- (తొమ్మిది కోట్ల అరవైమూడు లక్షల నలభైవేల ఆరు వందల డెబ్బై ఎనిమిది రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత **M/s** మురుగన్ హాస్పిటల్స్ మరియు హామీదారులు 1) శ్రీ ఆలూరి బాలచందర్, 2) శ్రీమతి పొట్టబత్తిని తులసి, 3) శ్రీమతి గుడుగుంట్ల అరుణ, 4) శ్రీ పొట్టబత్తిని బాలరత్నంలను కోరుతూ 30.08.2023 **తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **17-11-2023**న **స్వాధీనం** చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **రూ. 9,89,62,344.64/- (తొమ్మిది కోట్ల ఎనభై తొమ్మిది లక్షల అరవై రెండువేల మూడువందల నలభై నాలుగు రూపాయల అరవైనాలుగు పైసలు మాత్రమే)** మొత్తం కొరకు కెనరా బ్యాంక్ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

షెడ్యూల్-A (రుణగ్రహీత వినియోగించుకున్న రుణ సదుపాయం/లు వివరాలు)

| క్ర.సం. | రుణం నం. | రుణం/పరిమితి స్వభావం | మంజూరైన తేది | (మొత్తం రూ.లలో) |
|---|---|---|---|---|
| 1 | 125002881530 | వర్కింగ్ క్యాపిటల్ లిమిట్ | 18.02.2022 | 1,00,00,000/- |
| 2 | 170004229960 | టర్మ్‌లోన్ | 18.02.2022 | 9,00,00,000/- |
| 3 | 170000905572 | వెహికిల్ లోన్ | 23.09.2021 | 7,20,000/- |

షెడ్యూల్-B (సెక్యూరిటీ అస్సెట్స్ వివరాలు)

**స్థిరాస్తుల వివరణ:** 1) శ్రీమతి గుడుగుంట్ల అరుణ భర్త గుడుగుంట్ల శ్రీనివాస్ పేరున ఉండి తెలంగాణ, సికింద్రాబాద్ మునిసిపల్ సర్కిల్ నం.29, సీతాఫల్ మండి రైల్వే స్టేషన్‌కు దగ్గర, సీతాఫల్ మండి, సర్వే నం. 7 (పాత నం. 194/P), విస్తీర్ణం 97 చదరపు గజాలు, ప్లాట్ నం.1పై ఇంటి నం. 12-10-63 & 12-10-64/1 కలిగిన నివాస ఆస్తి మొత్తం యొక్క రిజిస్టర్డ్ EMT/MODTDతో భూమి మరియు భవనం . **సరిహద్దులు: ఉత్తరం:** 6' వెడల్పు లేన్, **దక్షిణం:** ప్లాట్ నం.4, **తూర్పు:** 15' వెడల్పు రోడ్, **పడమర:** ప్లాట్ నం.2 (**టైటిల్ హోల్డర్ పేరు:** శ్రీమతి గుడుగుంట్ల అరుణ భర్త గుడుగుంట్ల శ్రీనివాస్)

2) శ్రీ పొట్టబత్తిని బాలరత్నం తండ్రి పొట్టబత్తిని రఘుపతి పేరున ఆస్తి ఉన్నది. తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి-భువనగిరి జిల్లా, చౌటుప్పల్ టౌన్ & మండలం, రత్నానగర్, చౌటుప్పల్ SRO ఎదుట, సర్వే నం. 326 & 329, విస్తీర్ణం 180 చదరపు గజాలు, ప్లాట్ నం. 57పై ఇం.నం. 5-281/4C/4 (గ్రౌండ్ +2పై అంతస్తులు+ పెంట్‌హౌస్) కలిగిన నివాస ఆస్తి మొత్తం యొక్క రిజిస్టర్డ్ EMT/MODTDతో భూమి మరియు భవనం. **సరిహద్దులు: ఉత్తరం:** 30' వెడల్పురోడ్ , **దక్షిణం:** ప్లాట్ నం.56, **తూర్పు:** 30' వెడల్పు రోడ్, **పడమర:** ప్లాట్ నం.41 (**టైటిల్ హోల్డర్ పేరు:** శ్రీ పొట్టబత్తిని బాలరత్నం తండ్రి పొట్టబత్తిని రఘుపతి)

3) శ్రీ ఆలూరి బాలచందర్ తండ్రి ఎ. కృష్ణ పేరున ఉండి తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, ఘనపూర్ గ్రామ పంచాయతీ, ఘన్‌పూర్ గ్రామం, సర్వే నం. 1106 (P) కలిగిన ఆవరణలో 44.90 చ.గజాల విస్తీర్ణం UDS భూమితో ఎమరాల్డ్ హైట్స్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్, బ్లాక్ A, మొదటి అంతస్తు, నివాస ఫ్లాట్ నం. 106 మొత్తం యొక్క రిజిస్టర్డ్ EMT/MODTDతో భూమి మరియు భవనం.
**ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ, **భవనం సరిహద్దులు: ఉత్తరం:** రోడ్, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** రోడ్ & బ్లాక్ B, **పడమర:** రోడ్. (**టైటిల్ హోల్డర్ పేరు:** శ్రీ ఆలూరి బాల చందర్ తండ్రి ఎ.కృష్ణ)

షెడ్యూల్-C (తేదీ నాటికి రుణ బకాయి వివరాలు)

| క్ర. సం. | రుణం నం. | రుణం/పరిమితి స్వభావం | 16-11-2023 నాటికి వడ్డీతో బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|---|
| 1 | 125002881530 | వర్కింగ్ క్యాపిటల్ లిమిట్ | 53,15,709.18/- | RLLR(9.40)+2.50=11.90%* |
| 2 | 170004229960 | టర్మ్‌లోన్ | 9,30,69,139.58/- | RLLR(9.40)+2.50=11.90% |
| 3 | 170000905572 | వెహికిల్ లోన్ | 5,77,495.88/- | RLLR(9.40)+1.50=10.90% |
| | | మొత్తం | 9,89,62,344.64/- | |

* ఈ ROIలో అపరాధ వడ్డీ కలుపలేదు

తేది: 17-11-2023, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్